బాధితుడిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

కందూరులో ప్రభాకర్‌రెడ్డిని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

మూసాపేట(అడ్డాకుల), ఆగస్టు 10: అడ్డాకుల మండలంలోని కందూరుకు చెందిన ప్రభాకర్‌రెడ్డిని శనివారం దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆలవెంకటేశ్వర్‌రెడ్డి పరామర్శించారు. ఆయన కొన్ని రోజులుగా అనారోగ్యంతో ఉన్నారు. విషయం తెలుసుకున్న ఆల బాధితుడి ఇంటికెళ్లి పరామర్శించారు. ఆయన వెంట అడ్డాకుల సింగిల్ విండో చైర్మన్ జితేందర్‌రెడ్డి, జిల్లా మాజీ జెడ్పీ కోఆప్షన్‌సభ్యుడు మహిమూద్, మాజీసర్పంచ్ శ్రీకాంత్, రామలింగేశ్వర్‌స్వామి ఆలయ మాజీచైర్మన్ రమేశ్‌గౌడ్, మండల మాజీకోఆప్షన్ సభ్యుడు ఖాజాగోరి, నాయకులు మద్ద తిరుపతయ్యాయాదవ్, శ్రీనివాసులు, జయసుందర్‌రెడ్డి, చల్మారెడ్డి, లక్ష్మయ్య, రమేశ్ పాల్గొన్నారు.

పీహెచ్‌సీలకు వైద్యులను కేటాయించాలి

మద్దూర్ (కొత్తపల్లి), ఆగస్టు10: మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలో ఖాళీగా ఉ న్న వైద్యుల పోస్టులను భర్తీ చేయాలని పీవైఎల్ జిల్లా కార్యదర్శి ప్రతాప్ కోరారు. శనివారం దవాఖానను పీవైఎల్ నా యకులు సందర్శించారు. రూ.కోట్లు ఖర్చు పెట్టి ప్రజలకు వైద్యం అందించేందుకు ఆసుపత్రి భవనం నిర్మించారని, డాక్టర్‌ను నియమించకపోవడంతో ఉపయోగం లేకుండా పోయిందన్నారు. ఈ ప్రాంతంలో దాదాపు 32గ్రామాలు, 14 తండాల ప్రజలు వైద్యంకోసం ఇక్కడికి వస్తుంటారన్నారు. అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు డాక్టర్లను, పూర్తిస్థాయిలో సిబ్బందిని నియమించాలని కోరారు. లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళన నిర్వహిస్తామని స్పష్టం చేశారు. పీవైఎల్ జిల్లా ఉపాధ్యక్షుడు సలీం, జిల్లా కార్యవర్గ సభ్యులు రవి, నారాయణపేట డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు రాము, అంజి పాల్గొన్నారు.

పశువైద్యాధికారికి సన్మానం

మూసాపేట, ఆగస్టు 10 : మండల పశువైద్యాధికారిగా విధులను నిర్వహిస్తున్న మధుసూదన్‌ను పొల్కంపల్లి గ్రామస్తులు శనివారం ఘనంగా సన్మానించారు. కాగా వీఎల్‌వో సుబ్బారెడ్డితోపాటు కొత్తగా వచ్చిన ప్రభాకర్‌ను మాజీ సర్పంచులు శివరాములు, శ్రీనివాసులు, గ్రామస్తులు, పశువైద్య సిబ్బంది చంద్రమోహన్ తదితరులు సన్మానించారు.

భక్తిశ్రద్ధలతో శ్రావణమాస వ్రతాలు

- మన్యంకొండలో శ్రీవారి దర్శనానికి భక్తుల బారులు

పాలమూరు, ఆగస్టు 10: మహబూబ్‌నగర్ రూరల్ మండలం మన్యంకొండ శ్రీల క్ష్మీవెంకటేశ్వరస్వామి ఆలయానికి శ్రావణ మాస మొదటి శనివారం సందర్భంగా స్వామివారి దర్శనానికి భక్తులు తెల్లవారుజామున నుంచి బారులుదీరారు. సుప్రభాత సేవ, అభిషేకం, ప్రత్యేక అలంకరణ పూజలు నిర్వహించారు. తలనీలాలు సమర్పించి గోవింద నామస్మరణతో దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారికి శ్రావణ మాసవ్రతాలు, రాత్రి వైభవంగా తిరుచ్చిసేవ నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త మధుసూదన్‌కుమార్, ఈవో శ్రీనివాసరా జు, పర్యవేక్షకులు నిత్యానందచారి, అర్చకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

దేవరకద్రలో లక్ష్మీచెన్నకేశవ స్వామి ఉత్సవమూర్తులు

రంగనాయక స్వామి ఆలయంలో ..

జడ్చర్ల, ఆగస్టు 10: శ్రావణమాసం తొలి శనివారం పెద్దగుట్టపై రంగనాయక స్వామిని దర్శించుకోవడానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా రంగనాయకస్వామికి పూజలు చేశారు. శనివారం తెల్లవారుజామున ఆలయ పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు కాల్వ రాంరెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. పట్టణ వాసులతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల భక్తులు భారీగా గుట్టపైకి తరలివచ్చారు. గుట్టపై ప్రకృతి అందాలను ఆస్వాదించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేశారు. శివ ట్రాలివర్క్ యజమాని మల్లెబోయిన్‌పల్లి గోపాల్‌చారి ఆలయానికి హుండీని బహూకరించారు. అలాగే పెద్దగుట్టపైకి లక్షఅడుగుల లక్ష్యంలో భాగంగా జడ్చర్ల మినీస్టేడియంలో క్రికెట్, ఫుట్‌బాల్, అథ్లెటిక్స్ క్రీడాకారులు పెద్దసంఖ్యలో గుట్టపైకి ట్రెక్కింగ్ నిర్వహించారు.

స్వామివారి దర్శనానికి క్యూలైన్లో భారులు తీరిన భక్తులు

మన్యంకొండలో వ్రతాలు నిర్వహిస్తున్న భక్తులు

మన్యంకొండ పుష్కరణిలో భక్తులు

లక్ష్మీచెన్నకేశవుడి ఊరేగింపు

దేవరకద్ర(రూరల్(క్రాకుంట్ల), ఆగస్టు 10 : మండల కేంద్రంలో చెన్నకేశవ స్వామి ఆలయంలో శావణమాసం పురస్కరించుకొని శ్రీదేవీ, భూదేవీ సమేత చెన్నకేశవస్వామి దేవతామూర్తులకు పూజలు నిర్వహించారు.

వీరభద్రేశ్వరస్వామి ఆలయంలో..

దామరగిద్ద, ఆగస్టు 10: మండల కేంద్రంతోపాటు క్యాతన్‌పల్లి, కానుకుర్తి గ్రామాల ఆలయాల్లో శ్రాణమాసం పూజలు నిర్వహించారు. క్యాతన్‌పల్లి వీరభద్రేశ్వర ఆలయంలో పూజలు చేశారు. కార్యక్రమంలో శరణప్ప, కమిటీ సభ్యులు నారాయణ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఆంజనేయ స్వామికి పూజలు

మరికల్, ఆగస్టు 10 : పడమటి ఆంజనేయ స్వామి ఆలయనిర్మాణం చేసి రెండో ఏడాది పూర్తికావడంతో శనివారం భక్తులు ఆంజనేయ స్వామికి పూజలు చేశారు. మధ్యాహ్నం పల్లకీసేవ నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యుడు రాజేశ్వర్ రెడ్డి, కర్లీ కృష్ణయ్య, జగనాథ్ గౌడ్ పాల్గొన్నారు.

జడ్చర్ల : రంగనాయక ఆలయంలో భక్తులు

పేటలో పూజలు చేస్తున్న భక్తులు

పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్‌గా మోహన్‌బాబు

- మిగులు సీట్ల భర్తీకి నేడు దరఖాస్తుల స్వీకరణ
- ఈ నెల 12న ప్రవేశాలు

జి.మోహన్‌బాబు

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, ఆగస్టు 10: మహబూబ్‌నగర్ జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్‌గా మోహన్‌బాబు బాధ్యతలు చేపట్టారు. మహబూబ్‌నగర్ జిల్లా కన్వీనర్, ప్రిన్సిపాల్‌గా పనిచేసిన పి.నాగరాజు రంగారెడ్డి జిల్లా మహేశ్వరం పాలిటెక్నిక్ కళాశాలకు బదిలీఅయ్యారు. ఆయన స్థానంలో సిద్దిపేట జిల్లా చేర్యాల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ మోహన్‌రావు మహబూబ్‌నగర్ వచ్చారు.

మిగులు సీట్ల భర్తీకి నేడు దరఖాస్తుల స్వీకరణ

ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మిగులు సీట్లకు తక్షణ ప్రవేశాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ మోహన్‌బాబు తెలిపారు. ఈనెల 9నుంచే దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైందన్నారు. ఆదివారం సైతం దరఖాస్తులు స్వీకరిస్తామని తెలిపారు. ఆటోమొబైల్ బ్రాంచ్‌లో 18, మెకానికల్-56, సివిల్-6 సీట్లు ఖాళీలు ఉన్నాయన్నారు. ఈనెల 11వరకు దరఖాస్తుల స్వీకరణ, 12న తక్షణ ప్రవేశాలు ఉంటాయని పేర్కొన్నారు. పాలిసెట్ అర్హత పొందిన వారు రూ.5,680లు, అర్హత పొందని వారు రూ.6180లు చెల్లించి సీటు పొందవచ్చని పేర్కొన్నారు.

నేడు 'మనం దేశం- మన బాధ్యత' అవగాహన సదస్సు

పాలమూరు, ఆగస్టు 10: జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఆదివారం సనాతన సందేశ కేంద్రం, సమధర్మ ప్ర చార పరిషత్ ఆధ్వర్యంలో మనందేశం మన బాధ్యత అవగాహన సదస్సును నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థల అధ్యక్షుడు షేక్ ముంతాజ్ ఇమామ్, లక్ష్మణ్‌గౌడ్ తెలిపారు. కార్యక్రమానికి మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యురాలు ఎంపీ డి. కే.అరుణ, ముఖ్యఅతిథిగా జై భారత్ జాతీయ జనరల్ సెక్రెటరీ/హెచ్‌పీఈ జాతీయ సెక్రటరీ రమణా మూర్తి, స్పీకర్ షఫీ ప్రముఖులు హాజరుకానున్నట్లు తెలిపారు. అందుకు మన దేశం విచ్ఛిన్నస్థితికి గురవుతుందని, ఈ విచ్ఛిన్న స్థితినుంచి ఉన్నతస్థితికి మన దేశం రావాలంటే దానికి పరిష్కారం ఏమిటో తెలుసుకోవడం భారతీయునిగా మనబాధ్యత అనే గొప్ప ఈ కార్యక్రమానికి బాధ్యతాయుతంగా హాజరుకావాలని కోరారు.

న్యాక్‌లో మెరుగైన లక్ష్యం కావాలి

- పీయూ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ చంద్రకిరణ్

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, ఆగస్టు 10: న్యాక్‌లో మెరుగైన గ్రేడ్ మనందరి లక్ష్యం కావాలని పాలమూరు విశ్వవిద్యాలయం పీజీ కళాశాల ప్రిన్సిపాల్ చంద్రకిరణ్ సూచించారు. ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు చేపట్టి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా పాలమూరు యూనివర్సిటీలోని తన ఛాంబర్‌లో విభాగాధిపతులు, అధ్యాపకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. న్యాక్ బృందం త్వరలో పీయూ పర్యటన ఉన్న నేపథ్యంలోనే అవసరమైన దస్త్రాలు సిద్ధం చేయాలని, పాలనలో ప్రతిఒక్కటీ పూర్తి పారదర్శకంగా ఉండేలా కలిసికట్టుగా ముందుకు సాగుదామని సూచించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్‌ను వైస్‌ప్రిన్సిపల్ డా.మనెమోనికృష్ణయ్య, విభాగాధిపతులు శాలువా, జ్ఞాపికలతో సత్కరించారు. కార్యక్రమంలో డా.ఎస్ ఎన్.అర్జున్‌కుమార్, డా.రవీందర్, డా.శ్రీనివాసులు, డా.భూమయ్య, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

సుప్రీం తీర్పును వ్యతిరేకిస్తూ మహాధర్నా

మహబూబ్‌నగర్ అర్బన్, ఆగస్టు 10: ఎస్సీ వర్గీకరణ చేసుకోవచ్చని రాష్ట్రాలకు అధికారం ఇవ్వడంతో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తూ ఆదివారం ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద మాలసంఘాల జేఏసీ నాయకుల ఆధ్వర్యంలో మహా ధర్నా చేపట్టారు. 2004లో ఎస్సీ వర్గీకరణ సాధ్యంకాదని ఆనాడు సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని రాష్ట్ర అధ్యక్షుడు మంత్రి నర్సింహయ్య తెలిపారు.కార్యక్రమంలో వివిధ జేఏసీల అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

దేవరకద్ర రూరల్(చిన్న చింతకుంట), ఆగస్టు 10 : చిన్నచింతకుంట మండలం సీతారాంపేటకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు శ్రీనూ.. నాన్నమ్మ శనివారం అనారోగ్యంతో మృతిచెందింది. విషయం తెలుసుకున్న మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోటరాము ఆయన పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.

14న ఉపాధి హామీ ప్రజావేదిక సభ

నవాబ్‌పేట, ఆగస్టు 10: మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఈనెల 14న ఉపాధిహామీ సామాజిక తనిఖీ ప్రజావేదికసభ నిర్వహించనున్నట్లు ఎంపీడీవో జయరాం నాయక్ తెలిపారు. అన్నిగ్రామాల్లో 2023-24ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన పనులకు సామాజిక తనిఖీ బృందాలు తుదినివేదికను సమర్పించేందుకు మండలస్థాయి ప్రజావేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తె లిపారు. కావున ఉపాధికూలీలు, సిబ్బంది, కార్యదర్శులు, నాయకులు హాజరై సభను విజయవంతం చేయాలన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వరంగ సంస్థ)
అస్సెట్ రికవరీ శాఖ
249/3RT, మొదటి అంతస్తు, S.R. నగర్ మెయిన్ రోడ్, హైదరాబాద్-500038

ఇ-వేలం అమ్మకం ప్రకటన
(సెక్యూరిటీ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8(6) కు నిబంధన చూడండి)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)కు నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.

దిగువ తెలిపిన రుణగ్రహీత(లు) మరియు హామీదారు (లు) నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు దిగువ తెలిపిన బకాయిలు రాబట్టుకొనుట కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/ఛార్జ్ చేసిన, **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** (సెక్యూర్డ్ క్రెడిటార్) అధీకృత అధికారిచే లాంఛనప్రాయ/భౌతిక స్వాధీనం చేసుకోబడిన దిగువ వివరించిన స్థిరాస్తి **''ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా''** మరియు **''అక్కడ ఏమున్నదో అదే''** పాతిపదికన దిగువ తెలిపిన తేదీన విక్రయించబడుతుందని సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా రుణగ్రహీత/లు మరియు హామీదారు/లకు ఇందుమూలముగా తెలియజేయడమైనది. రిజర్వు ధర, బయానా దిగువ తెలియజేయబడినవి:

1 **రుణగ్రహీత/తనఖాదారు పేరు మరియు చిరునామా: 1) M/s A-1 కోల్డ్ స్టోరేజ్ ప్రైవేట్ లిమిటెడ్,** F.No. G-1, 6-3-1104, ప్రియా సర్వాస్ అపార్ట్‌మెంట్స్, రాజ్‌భవన్ రోడ్, సోమాజిగూడ, హైదరాబాద్-500082, తెలంగాణ. **రుణగ్రహీత: 2) శ్రీమతి బొల్లు హైమావతి, డైరెక్టర్ భర్త శ్రీ బి. శ్రీనివాస రావు,** G-3, వశిష్ఠ అపార్ట్‌మెంట్స్, కొత్తపేట్, చీరాల, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523155. **3) శ్రీ మదనావాల కంచర, డైరెక్టర్, తండ్రి: మోనాచారి కంచర,** 32 సం॥, 2-28, నంచెర్ల, గండీడ్, రంగారెడ్డి-509 337, TS. **4) శ్రీమతి దువ్వూరు వరిజ, డైరెక్టర్, భర్త శ్రీ డి. సుబ్బరామిరెడ్డి,** ఇం.నం. 36, సంతోష్ నగర్, మెహిదీపట్నం, హైదరాబాద్-500028. **హామీదారు/తనఖాదారు: 5) శ్రీ కొలను శ్రీనివాస్ రెడ్డి, తండ్రి శ్రీ తులసిరెడ్డి (లేట్),** ఇం.నం. 1-2-47/4 & 5, నిజాంపేట్ రోడ్, నిజాంపేట్ గ్రామం, కుత్బుల్లాపూర్ మండలం, ఆర్.ఆర్.జిల్లా, హైదరాబాద్-500090. **6) శ్రీ బొల్లబోయిన శేఖర్, తండ్రి శ్రీ బి. ముత్యాలు,** ఇం.నం.3-83/1/A/2/1, గోకుల్ నివాస్ అపార్ట్‌మెంట్, నిజాంపేట్, కూకట్‌పల్లి, హైదరాబాద్-500090.
స్థిర సెక్యూర్డ్ ఆస్తిని విక్రయించుట ద్వారా రాబట్టుకోవలసిన సెక్యూర్డ్ రుణం: **31.05.2024 నాటికి రూ. 8,48,39,132.81పై.** మరియు తదుపరి వడ్డీ, వ్యయాలు మరియు ఖర్చులు.
విక్రయించబడు స్థిర సెక్యూర్డ్ ఆస్తుల వివరణ
ఆస్తి నం.1: తెలంగాణ రాష్ట్రం, మహబూబ్‌నగర్ జిల్లా, జడ్చర్ల గ్రామం & గ్రామ పంచాయతీ వద్దగల ఎ.1.04 గుంటలు (ఎ.5.37 గుంటల మొత్తంలో) విస్తీర్ణం, సర్వే నం. 453/Aలో భూమి యావత్తూ మరియు **సరిహద్దులు:** ఉత్తరం: ఉద్దండపూర్ రోడ్ మరియు నందిని గ్రీన్ హౌస్ ఫార్మ్స్ ప్రైవేట్ లిమిటెడ్, దక్షిణం: శాంతయ్య భూమి, తూర్పు: ఖదీర్ భూమి, పడమర: భూయజమానుల మిగిలిన భూమి మరియు నందిని గ్రీన్ హౌస్ ఫార్మ్స్ ప్రైవేట్ లిమిటెడ్.
రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నం. 13432/2015, తేది: 09-11-2025 @ SRO మహబూబ్‌నగర్
GPS కో-ఆర్డినేట్స్ : 17.438863, 7858225
రిజర్వు ధర: రూ.1,96,00,000/- బయానా: రూ.19,60,000/- బిడ్ పెంపుదల రూ.1,96,000/-
తేది: 06.08.2024 తదుపరి వివరాలు కొరకు సంప్రదించండి: **9000047286**

2 **రుణగ్రహీత/తనఖాదారు పేరు మరియు చిరునామా: 1) M/s నందిని గ్రీన్ హౌస్ ఫార్మ్స్ ప్రైవేట్ లిమిటెడ్,** ప్లాట్ నం. 14, ఫేజ్-III, మధురానగర్, ప్రగతినగర్, కూకట్‌పల్లి, హైదరాబాద్-72. **రుణగ్రహీత: 2) శ్రీమతి ప్రభావతి,** ఇం.నం. 2-62/F14, లక్ష్మీసాయి ఎన్‌క్లేవ్, మధురానగర్ కాలనీ, నిజాంపేట్ గ్రామం, హైదరాబాద్-500072. **3) శ్రీ బత్తిని వెంకటేశ్వర్లు,** ఇం.నం. 2-62/F14, లక్ష్మీసాయి ఎన్‌క్లేవ్, మధురానగర్ కాలనీ, నిజాంపేట్ గ్రామం, హైదరాబాద్-500072. **హామీదారు: 4) శ్రీ ఎస్. శంకర్ రెడ్డి, తండ్రి ఎస్. ఎల్లారెడ్డి,** ఇం.నం. 1-2-33/28/A, ప్లాట్ నం. 46, ప్రశాంత్‌నగర్, నిజాంపేట్, హైదరాబాద్-500072.
స్థిర సెక్యూర్డ్ ఆస్తిని విక్రయించుట ద్వారా రాబట్టుకోవలసిన సెక్యూర్డ్ రుణం: **31.05.2024 నాటికి రూ. 6,13,40,928.12పై.** మరియు తదుపరి వడ్డీ, వ్యయాలు మరియు ఖర్చులు.
విక్రయించబడు స్థిర సెక్యూర్డ్ ఆస్తుల వివరణ
ఆస్తి నం.1: తెలంగాణ-509301, మహబూబ్‌నగర్ జిల్లా, జడ్చర్ల గ్రామం & మండలం, ఉద్దండపూర్ రోడ్ వద్దగల 19587.65 చ.అడుగుల మొత్తం విస్తీర్ణంతో స్టోరేజ్ హౌస్‌తో కోల్డ్ స్టోరేజ్ బిల్డింగ్ మరియు ఎ.1.02 గుంటలు లేదా 1.625 ఎకరాల విస్తీర్ణం, సర్వే నం. 453/aలో భూమి యావత్తూ. **సరిహద్దులు: గత వాల్యూయేషన్ ప్రకారం సరిహద్దులు:** ఉత్తరం: రోడ్డు & భూయజమానుల మిగిలిన భూమి, దక్షిణం: A-1 కోల్డ్ స్టోరేజ్ ప్రైవేట్ లిమిటెడ్, తూర్పు: A-1 కోల్డ్ స్టోరేజ్ ప్రైవేట్ లిమిటెడ్, పడమర: భూ యజమానుల మిగిలిన భూమి. **వాస్తవాల ప్రకారం:** ఉత్తరం: రోడ్డు, దక్షిణం: పాక్షికంగా నిర్మించిన కోల్డ్ స్టోరేజ్, తూర్పు: పొరుగువారి ఖాళీ భూమి, పడమర: పొరుగువారి ఖాళీ భూమి.
రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నం. 13433/2015, తేది: 19-11-2015 @ SRO మహబూబ్‌నగర్ (1413)
GPS కో-ఆర్డినేట్స్ : 16.783091, 78.129317
రిజర్వు ధర: రూ.2,41,65,000/- బయానా: రూ.24,16,500/- బిడ్ పెంపుదల రూ.2,41,650/-
తేది: 06-08-2024 తదుపరి వివరాలు కొరకు సంప్రదించండి : **9000047286**

ఇ-వేలం తేది మరియు సమయం: 29-08-2024, మ॥ 12.00 గం. మరియు సా॥ 5.00 గం. మధ్య (10 నిమిషాల అపరిమిత ఆటో ఎక్స్‌టెన్షన్స్‌తో).
బయానా దాఖలు కొరకు ఆఖరి తేది ఇ-వేలం సమయం వరకు
పై ఆస్తుల తనిఖీ తేది & సమయం: 21-08-2024న మ॥ 1.00 గం. మరియు సా॥ 5.00 గం. మధ్య
మొబైల్ నం. మరియు చెల్లుబాటగు ఇ-మెయిల్ ID ఉపయోగించి https://ebkray.in లో రిజిస్ట్రేషన్ అవ్వండి. రిజిస్ట్రేషన్ మరియు లాగిన్ మరియు బిడింగ్ రూల్స్ కొరకు https://ebkray.in యొక్క హోం పేజ్‌లో ఏర్పాటు చేసిన బయ్యర్ మ్యూనువల్ లింక్‌ను దర్శించండి. విచారణల కొరకు సంప్రదించండి: 8291220220 ఇ-మెయిల్ ID support.ebkray@psballiance.com. ఇ-వేలం అమ్మకం ప్రొసీడింగ్స్‌లో పాల్గొనుటకు మరియు వారి బిడ్డను దాఖలు చేసేముందు వేలం అమ్మకం యొక్క సవివరమైన నియమనిబంధనల కొరకు టెండరుదార్లు వెబ్‌సైట్ https://www.unionbankofindia.co.in/auction-property/view-auction-property.aspx మరియు www.unionbankofindia.co.in ను చూడవలసిందిగా బిడ్డర్లకు సూచించడమైనది. గెలుపొందిన బిడ్డరు ఇ-బిడ్డింగ్ ప్రక్రియ ముగిసిన తరువాత ఇ-మెయిల్ ద్వారా తెలియజేయబడును. ఆస్తిగల బిడ్డరు సంప్రదించగలరు: అధీకృత అధికారి, 249/3RT, 1వ అంతస్తు మెయిన్ రోడ్డు SR నగర్, హైదరాబాద్ - 500038, తెలంగాణ. మొబైల్ నం. 9849128898/ 7702398606/ 9987321173.
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)/ రూల్ 9(1) క్రింద చట్టబద్ధ 15 రోజుల అమ్మకం ప్రకటన
పైన తెలిపిన తేదీన ఇ-వేలం అమ్మకం నిర్వహించుట గురించి సదరు రుణం యొక్క రుణగ్రహీత/లు మరియు హామీదారు/లకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)/రూల్ 9(1) క్రింద నోటీసుగా కూడా దీనిని పరిగణించవలెను.
ప్రదేశం: హైదరాబాద్ **అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ శాఖ.**

ఆలయానికి విరాళం

మూసాపేట, ఆగస్టు 10 : మండల కేంద్రంలోని రామస్వామి గుట్టపై వెలసిన రామలింగేశ్వరస్వామి ఆలయం అభివృద్ధికి శనివారం మండలంలోని జానంపేటకు చెందిన మల్లెల శశిధర్‌గౌడ్ రూ.30వేలు ఆర్థికసాయం అందజేశారు. ఆలయానికి వెళ్లే రోడ్డుమార్గంలో సీసీరోడ్డు పనులు కొనసాగుతున్నాయి.

'రైతు భరోసా' నిధులు విడుదల చేయాలి

ధన్వాడ, ఆగస్టు 10: రైతు భరోసా నిధులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ధన్వాడ మండల బీఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు మురళీధర్‌రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం కిష్టాపూర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత కేసీఆర్ ప్రభుత్వం రైతులకు ఖరీఫ్ ప్రారంభం కాగానే రైతుబంధు నిధులు విడుదల చేసి రైతుల అకౌంట్‌లో జమచేసిందన్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమై మూడునెలలు గడుస్తున్నా రైతులను పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు.

12నఆయుష్ వైద్యశిబిరం

మరికల్, ఆగస్టు 10: ఈనెల 12న వయో వృద్ధులకు మండలంలోని కన్మనూర్ ఆయుర్వేద వైద్యశాలలో ఉచిత ఆయుష్ వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆయుర్వేద డాక్టర్ చంద్రశేఖర్, జిల్లా ప్రోగ్రాం అధికారి సురేశ్ నాయక్ తెలిపారు. శనివారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడు తూ 12న ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు నేషనల్ ఆయుష్ మీషన్ ఆధ్వర్యంలో అన్ని రకాల రోగాలకు ఉచిత వైద్యాన్ని డాక్టర్లు రాజేందర్, రుక్మిణి దేవి, శ్వేత అందిస్తారన్నారు.

జోరుగా వరినాట్లు

ఊట్కూరు శివారులో వరినాట్లు వేస్తున్న కూలీలు

ఊట్కూర్, ఆగస్టు 10 : వానాకాలం ఆశాజనకంగా ఉండడంతో రైతులు పంటల సాగుపై దృష్టి పెట్టారు. గతనెల నుంచి వర్షాలు కురుస్తుండటంతో నియోజకవర్గ వ్యాప్తంగా పలుగ్రామాల చెరువులు, కుంటల్లోకి నీళ్లు చేరాయి. మరికొన్ని గ్రామాల్లో భూత్పూర్, సంగంబండ రిజర్వాయర్ల ద్వారా ఇప్పుడిప్పుడే నీటిని వదులుతుండటంతో వరినాట్లకు సిద్ధమవుతున్నారు. అన్ని మండలాల్లో ఓమోస్తరు నుంచి భారీగా కురిసిన వర్షాలతో వరినాట్లు ఊపందుకున్నాయి. పత్తి చేనులో కలుపు పనులు కొనసాగుతున్నాయి. దీంతోపాటు కంది, ఆముదం, కూరగాయ పంటలను రైతులు పండిస్తున్నారు. ఇదేక్రమంలో కూలీలకు సైతం డిమాండ్ పెరిగింది. కాగా, వానాకాలం సీజన్ ప్రారంభమై రెండునెలలు గడుస్తున్నా ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సాయం అందించపోవడంతో పంట సాగు పై రైతుల ఆశలు సన్నగిల్లి గతంకంటే ఈఏడాది వరివిస్తీర్ణం తగ్గే అవకాశముందని అంచనా వేస్తున్నారు.

రిజర్వాయర్ల నుంచి సాగునీటి విడుదల

మక్తల్ -నారాయణపేట రోడ్డును విస్తరించాలి

- గుంతలతో దర్శనమిస్తున్న దారి

మక్తల్ ఆగస్టు 10: జిల్లా కేంద్రానికి వెళ్లే రోడ్డు ధ్వంసమైందని, వెంటనే నాలుగు లైన్ల రోడ్డు నిర్మించాలని సీపీఎం పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం ప్లకార్డులను ప్రదర్శించి నిరసన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ మక్తల్‌కేంద్రం నుంచి నారాయణపేటకు వెళ్లే రోడ్డు పూర్తిగా గుంతలమయంగా ప్రయాణం నరకయాతనగా మారిందన్నారు. వెంటనే నాలుగులైన్ల రోడ్డుగా విస్తరించి, కొత్తగా బీటీరోడ్డు వేయాలన్నారు. కార్యక్రమంలో మక్తల్ ఏరియా కమిటీ కార్యదర్శి పి.ఆంజనేయులు, జిల్లా కమిటీ సభ్యులు గోవిందరాజ్, నాయకులు ఆంజనేయులు, లక్ష్మన్న పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న సీపీఎం నాయకులు

బీసీ రిజర్వేషన్ల మహనీయుడు శివశంకర్

మహబూబ్‌నగర్ అర్బన్, ఆగస్టు 10: బీసీలకు రిజర్వేషన్లు అందించిన గొప్ప మహనీయుడు జస్టిస్ పుంజాల శివశంకర్ అని బీసీ సమాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌సాగర్ అన్నారు. శనివారం శివశంకర్ జయంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని తమ కార్యాలయంలో బీసీల కుల సంఘాల నాయకులుతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్